# సోషలిజం సిద్ధించింది.

దేశభక్తుడూ త్యాగమూర్తీ, ప్రధానమంత్రీ సభలో సోషలిజం పేరెత్తగానే, కోటికి పడగలెత్తిన వ్యాపార శ్రేష్ఠులూ, సమానత్వ సోదరత్వం యిష్టంలేనివారూ, ఛాచరికాన్ని మెచ్చేవారూ, "హరి హరీ! శివ శివా!" అని చెవులు మూసుకునే వారుట.

అలాగా రంగస్వామిగారు తమ సుపుత్రుడు సోషలిజం తేవాలని చూస్తున్నాడని అర్థం కాగానే, గొంతు వాల్యూమ్ హెచ్చించారు. రెండవ ప్రపంచ సంగ్రామంలాగా, రెండవసారి, ఆ లంకంత యింట్లో, స్మాల్ స్కేల్ సంగ్రామం మొదలైంది. మొదటి సంగ్రామమేమో పెద్దక్క పుత్రరత్నం గార్హస్థాశ్రమంతో మొదలైంది.

అశకులోనై తానొంటరియై అన్నట్లు యింటిపెద్ద పెద్ద ఆశకే లోనైనాడు. మాణిక్యం అనే అమ్మాయి మాణిక్యంలాగే వుంటుంది. బుద్ధిమంతురాలూ, పనిమంతురాలూ అని పేరు. తల్లి నగలన్నీ మాణిక్యం వంటిమీద పెట్టి, యిరుగు పొరుగు వారికి గూడా పెట్టి అవన్నీ మాణిక్యానివేనని నమ్మించారు. అల్లుని పెద్దచదువు చదివిస్తానన్నాడు మాణిక్యాన్నివ్వ జూపిన పెద్దమనిషి. వీటన్నిటివెనక యేమున్నదో యింటిపెద్దకు వూహ కందలేదు. చాల్దాదగ్గర్లోవున్న మంచి ముహూర్తం చూసి లగ్గం పెట్టించి, తాంబూలాలు పుచ్చుకున్నాడు అశకులోనైనాయన. తొందరపడి ఊసరవిల్లి అవుతుంది. ఊసరవిల్లి రంగులు మారుస్తుంది. విధిగూడా అలాగే మారుస్తుంది. దాంతో రంగస్వామిగారికి తను వరించిన మాయ విచ్చిపోయింది. మాయ ట్రికలర్ కనిపించింది. యేనుగంత వియ్యంకుడు

గుండెపోటుతో హరీమన్నాడు. కొడుకులు భాగాలు పంచేసుకున్నారు. వియ్యపురాలికి విషజ్వరం తాకింది. తొమ్మిదవ రోజు తుంచుకు పోయింది జ్వరం. కోడళ్లు వచ్చేశారు. అత్తగారి నగలు పంచుకున్నారు. పెద్దన్న రంగనాధం మాణిక్యాన్ని తెచ్చి అత్తవారింట్లో దిగిడిచివెళ్లాడు.

అత్తగారు. "శోభనం జరపకుండా తెచ్చేశావేం? " అని అబ్జెక్షన్ లేవ దీసింది.

" అక్కడవన్నీ పాటించేవారు దివికేగారు. మాకే అచారం లేదు. మా యింటి కోడళ్లు అంపకాలైత్తే మూణ్ణిద్దర్లకొచ్చి అత్తింట్లోనే దిగడి పోయారు ఇంకో ఆడకూతురు పెళ్ళికెదిగింది. దాన్నీ ఒకయ్యచేతిలో పెట్టేయాలి. అదంతా ఖర్చుతో కూడినపని. నావంతు యెంతోరాలేదు. " అని దీనాలాపాలాడి గ్రామ మునసబు రంగనాధం మాణిక్యాన్ని అత్తింట్లో వదిలి వెళ్లాడు.

ఒక్కొక్కరంగే మార్చే వూసరవిల్లిని చూచారు రంగసాయీ భార్యా. మాణిక్యానికి ఆస్థ్మాఎటాక్ వస్తుంది. ఒకటీ ఆరా ఫిట్టొస్తుంది. వుద్యోగంమాట దేవుడెరుగు, ప్రవేట్‌గా మెట్రిక్ వ్రాసింది. ఇంటిపనీ వంటపనీ గూడా చేయలేకపోతున్నది. మాణిక్యం సుస్తీబడిందని వార్త చెవినబడగానే దాని బలగం వచ్చి! " మందిప్పిస్తున్నాం మా అమ్మాయికి. " అని మేస్తూ కూచుంటారు. మాణిక్యం వున్న వూరువట్నం, పట్నంలో అనేకపన్లు పిలుస్తాయి. వెళ్ళిపోయే రోజున యేమి కావాలో చూసుకుని, " యివి మాపలెటూల్లోదొరకవు అని తీసుకుంటాడు. కృష్ణుడు నందనవనంలో పారిజాతం మొక్కను తవ్వితీసినట్టు పూల మొక్కలుతవ్వి తాటాకుబుట్టలోపెట్టి తీసికెళ్తారు.

ఈ సంసారసాగరంలో రంగసాయిగారు యీదుతుండగా కూతురు చదువు పూర్తయి, పెళ్ళికి సిద్ధమైంది. యెవరెవరితో తిరుగు తున్నదీ. తాజావార్తలు అలలు అలలుగా వచ్చేవి. రంగసాయిగారు గాలించి రత్నాలకోసం వెతికి, జల్లెడపట్టి, రత్నమంటి సంబంధం చూశాడు. కూతురు పెళ్ళి ఘనంగాచేసి చేతులు దులుపుకుంటే, అల్లుడు అమెరికాలో మంచిజాబ్ వచ్చిందని ప్లేన్ అందుకున్నాడు. కూతురు తల్లికాబోతున్నది. తల్లి వేడుక చేయాలని ఖర్చు తగిలించింది. అల్లుడు ఫాక్స్ మెసేజ్ పంపాడు. తన భార్య అమెరికాలోనే బిడ్డను కనాలట లేకపోతే తనకుకలగబోయే సంతానానికి అమెరికన్ పౌర సత్వం వుండబోదట.

దేవుడా అని నెత్తిగోక్కుంటూ తనకూతుర్ని తానే న్యూయార్క్‌లో దింపి రావాల్సివచ్చింది రంగసాయి గారికి. వియ్యాలవారు సముద్రఘోషలాగా తమ యిబ్బందులు యేక రువుపెట్టి, తామేమీ సహాయంచేసే స్థితిలో లేమన్నారు.

మొదటి కొడుకు రంగధామ్ షరాబుగిరీ వెలిగిస్తున్నాడు. సైడు బిజినెస్సు హోమియో వైద్యం చేస్తున్నాడు. తల్లీ తండ్రి సంతోషించారు.

రెండవ కొడుకు బియి చదివి అసిస్టెంట్ యింజనీర్‌గా వెళ్ళి బతికి వున్నన్నాళ్లూ అసిస్టెంట్‌నే! అనుకునీ రాజీనామా డాకల్‌చేసి కంట్రాక్టరుగా స్థిరపడ్డాడు. ఇళ్ళు కట్టిస్తాడు. ప్లాట్లు కొని ఫ్లాట్స్‌లేవదీసి అపార్ట్‌మెంట్స్ అమ్ముతూ లక్షలు తిప్పు తున్నాడు. కాని తల్లిదండ్రులకి అందడు. మనిషి సాయాని

కేమీ లోపం లేదు. తమ యిల్లు మేడగామార్చాడు. ఒకకారు కొని తల్లిదండ్రుల ఆధీనంలో వుంచాడు.

తల్లీ దండ్రీ వూపిరితీసుచున్నారు. మూడవతరం చూస్తున్నారు. మూడవ కొడుకు రాజకీయాల్లో దూరాడు. రంగులు ఫిరాయిస్తూ పార్టీలు మారుస్తూ మొత్తానికి పదవిలో వుంటున్నాడు. దానికీ తల్లీ దండ్రీ సంతోషిస్తుండగా, యింపీరియలిజం రుచిచూస్తూ సంతోషంతో వూపిరి తీసుకుంటుండగా సంసారసాగరంలో తుఫాను లేచింది. అది ఉప్పెనలాగా మారేట్టున్నది. కెరటాలు చెలియలికట్ట దాటు తున్నాయి.

రెండవ కొడుకు పాండురంగకి వుండుండి పెట్టుబడికి డబ్బుకావలసి వస్తుంది. అప్పుపుట్టలేదు. ఇంటికివెళ్లి డిమాండ్ చేసాడు. మళ్లాఅంతా చెల్లిస్తా అన్నాడు. కాని తండ్రిమొండి చెయ్యి చూపించాడు. తల్లి తనవంటిమీది నకిలీ నగలు ఒలిచి బల్లమీదుంచింది.

వీటి '' వీటి కెంత వస్తుందీ, వీటిని బేంకులో తాకట్టుపెట్టుకునిడబ్బిస్తారా ? " అని నిశితంగా చూశాడు. యెట్లాఖర్చయిపోయిందీ యెంత అప్పు వడ్డీతోసహా చెల్లు పెట్టిందీ లెక్కలు చూసాడు తండ్రి రంగసాయిగారు.

"అన్నీ మనమే చేయాలన్నమాట. డబ్బు పొలమూ వున్నా వియ్యాల వారేమీ చేయరు. బావుంది. " అని వెళ్లిపోయాడు పాండు రంగ.

స్నేహమున్నచోట అప్పు తీయరాదు అనేసూక్తి కొట్టేసి, స్నేహితుల వద్దనుంచి అప్పుతెచ్చి, మళ్లా బిజినెస్ కంటిన్యూ చేసాడు. అప్పులు చెల్లుబెడుతూ, బిల్డింగ్ లేవదీస్తున్నాడు.

ఓ పాతికేళ్ల అమ్మాయి నీటుగా సింపుల్‌గా వుంది, యేదైనా పని చూపించగలరా ?" అని అడుగుతూవచ్చి నిలబడింది.

పాండురంగ పరిశీలనగా చూడలేదుగానీ "యేం చదివావూ ?" అనడిగాడు.

"యెమ్మెస్సీ. లెక్కలు. జాబ్‌లేదు. రెండేళ్ళనించీ తిరుగుతున్నాను." అన్నది నిలబడే వున్నది.

"సరే, కన్‌స్ట్రక్షన్‌కి సంబంధించిన లెక్కలు చూడాలి. బాంక్‌కి వెళ్లి డబ్బుతేవాలి. స్టోర్‌రూమ్‌లో వుండే వస్తువులను జాగ్రత్తగా అందిస్తూ లెక్కవ్రాయాలి. మోసంగానీ, దొంగతనం గానీ బైట బడిందా అప్పుడే తీసేస్తాను. ఇష్టమేనా ?" అన్నాడు.

అ అమ్మాయి నవ్వుదాచుకుంటూ తలవంచి, "ఇష్టమే, ఒప్పుదలే, అలాగే డిస్మిస్ చేయండి, నో అబ్జెక్షన్. పేచీపెట్టను." అన్నది.

నవ్వు దాస్తున్నదని గమనించాడు. నవ్వుదేనికి ! అన్నాడు చిరాకు పడుతూ.

"చెప్పరాదులెండి" అని చేతిలోని బ్రీఫ్‌కేస్ కిందవుంచి వూడదీసి తనవివరాలున్న కాగితాలు పాండురంగ యెదుట వున్న బల్లమీదుంచింది.

లెక్కలు చూపేమనిషి అందిందని సంతోషించాడు కంట్రాక్టర్ పాండురంగ. "ఇవాళనించే పని ప్రారంభం. ఇవిగో తాళాలు, ఇవి బీరువావి, ఇవి స్టోర్‌రూమ్‌ది. నేను వూళ్లోకెళ్ళిరావాలి. మందిరమేదో కట్టాలన్నారు. థియేటర్ కట్టించాలని చెప్పివెళ్లారు. కళ్యాణమంటపం యెంతఖర్చుతో పూర్తిచేయాలీ అవన్నీ కనుక్కునీ, రాసుకుని వస్తాను. అది నా ప్రైవేట్‌రూమ్, గారేజ్ వస్తుంది. బాత్ వున్నది. కూలీలు తోడుంటారు. మేస్త్రీ పని చేయిస్తూ వుంటాడు. వస్తా," అంటూనే అమె కాయితాలు పొరుగులోకి నెట్టి మూసి, తాళంచెవితిప్పి, తాళాలు బల్లమీదుంచాడు. కారులోదూరి ఇగ్నిషన్ కి తిప్పాడు కంట్రాక్టరు.

ఆ పక్కనే కనబడకుండా చిటికేశ్వరపుచెట్టు బోదెచాటున వున్న శ్యామల కారు దూసుకుపోగా చూసి వచ్చింది.

"నేను చూస్తూనేవున్నా వింటూనేవున్నా సుశీలా! కంగ్రాచులేషన్స్. పని అంటూ దొరికింది. ఇంకా జీతమెంతో చెప్పలేదనుకో, దేనికి నవ్వు వచ్చిందో నాకైనా చెప్పవా?" అన్నది నవ్వుతూ.

మోసం బైటపట్టా, దొంగతనం బైటపడ్డా అని క్లాజెస్ వాడాడు మరోటి మరిచాడే అని నవ్వు వచ్చింది. అన్నది శ్యామల.

"యేమిటి మరిచాడు?"

"రంకుతనం బైటబడ్డా అనిగూడా క్లాజ్‌జోడిస్తే బాగుండేది. అని నవ్వు వచ్చింది."

ఇద్దరూ నవ్వుకున్నారు. అదుగో కారేజ్ వచ్చింది. తిందాం రా, మూడ్రోజులాయె. దీనిళ్ళు నానరొట్టతో కాలక్షేపం చేశాం. అని లాక్కెళ్ళింది.

3

రంగసాయిగారికి ఆకాశరామన్న వుత్తరాలొచ్చాయి. భయపడిపోయాడు. గుండెపోటు వచ్చినట్టు చెమటలు పట్టాయి. భార్య రంగరాజమ్మవచ్చి తువ్వాలుతో మొహం అద్దింది.

"ఏమైంది?" అన్నది.

"ఇది చదువు." అన్నాడు ఆకాశరామన్న లేఖ విప్పి అందించాడు.

"నాకు చత్వారం వచ్చి యెన్నేళ్ళాయె. చిన్నప్పటి పెళ్ళి చదువు నాది, అవి గుర్తుండ వచ్చాయా" అన్నది.

విసుక్కొని వణికేచేతులతో కాగితం పట్టుకుని, నీటిపొరలు కళ్ళకడ్డం పడుతుండగా, గద్గదస్వరంతో నట్టునట్టుగా చదివాడు

"మీ అబ్బాయి పాండురంగ సంపాదన ఘీకింత దఖలు వడదు. సదరు రెండవ కుమారునివద్ద ఒక తిప్పలాడి చేరింది. గోల్డ్‌ఫిష్‌ని పట్టింది. చేతనైతే విడిపించుకోండి. అకాశరామన్న.

"నువెళ్ళి చూసిరా, నాకు కాళ్ళూ చేతులూ ఆడటంలేదు. లీతగాడి పెళ్ళాం నాగులమ్మతో ధుపేస్తుంది. దానినాలుక చాలా పదును. మొగుణే ఆడిస్తున్నది." అని వణుకుతూ లోపలికి

పోయి, జేబులోనిడబ్బుతీసి తెచ్చి భార్యకిచ్చాడు రంగసాయి ఉత్తరం గూడా చేతులో ఉంచాడు. ఆమె అన్నీ కొంగున ముడేసుకున్నది.

నాగులమ్మసాయంతో నేరుగాకొడుకుకట్టిస్తున్న అయిదంతస్తుల కట్టడంముందు వాలింది రంగరాజమ్మ. కొడుకు కనపడలేదు. పోనీ కొడుకును వశం చేసుకున్న రంభా కంట పడలేదు. కాంక్రీట్ మోస్తూ నిచ్చెనెక్కి మెట్లుయెక్కి కూలీలు తట్టలందిస్తున్నారు. చివరి స్లాబ్ పూర్తి చేయాలి. పొద్దున్నే యేడు గంటలకే కంట్రాక్టరూ మేస్త్రీ పని మొదలెట్టించారు. షిఫ్ట్ పద్ధతిమీద రాత్రి పదీ పదకొండు వరకూ పని చేయాల్సి వుంటుందివాళ అని చెప్పారు. కూలీ పెంచాడు. వానవచ్చేట్టున్నది. మబ్బు వేసింది. చల్లనిగాలీ, వుత్సాహంతో పని చేస్తున్నారు. స్లాబ్ ఆరి గట్టి పడాలి. తరవాత వానవచ్చినా పరవాలేదు.

కూలీలనే చూస్తున్నది రంగరాజమ్మ. ఇద్దరమ్మాయిలు కాస్త నదరుగా వున్నారుగానీ, రంభా ఊర్వశీలలాగా లేరు. లడాయికి రిహార్సల్స్ వేసుకు వచ్చిన రంగరాజమ్మకి నిరాశే యెదురైంది.

మేస్త్రీ గాబోలు వచ్చి అడిగాడు. 'యెవరు కావాలండీ?'

నాగులమ్మే సమాధాన మిచ్చింది. ఈరు కంట్రాక్టరు పాండురంగబాబు మాతృశ్రీ. చూచి పోదామని వచ్చారు. అని చిరునవ్వు చిందించింది.

మేస్త్రీ యెగాదిగా చూసి, వస్తారు. అలావెళ్ళి బల్లమీద కూచోండి. కలపపని పూర్తి అయిందా అని చూసి ంపటానికి

వెళ్లారు బాబు. ఈస్లాబ్ అవుతూనే కిటికీలు, ద్వారబంధాలు అమర్చుస్తూ గోడల్లు లేవదీస్తాం. అదుగో చూశారా ? కొన్ని గోడలు మొదలెట్టేశాం, అని తనపనితనం సమర్థతా వెల్లడయే ట్టు చేయిచాపి తర్జనితో చూపుతూ బిల్డింగ్ చుట్టూ తిప్పి తెచ్చాడు వారిద్దరినీ.

కొడుకొచ్చేప్పటికి రెండైంది కారులోంచి దిగగానే తల్లికంటబడింది. రథమంతతల్లీ బల్లమీదున్నది. అది చాలక మేస్త్రీ వచ్చి చెప్పాడు.

మీ మాతృశ్రీట బాబూ ! కూడా వచ్చినామె చెప్పింది. మరో క్వారేజ్ తెప్పించనా ?

అక్కర్లా. నీపని నువు చూసుకో. అని పంపేశాడు. తల్లి కెదురుగా నిల్చబడి. దేని కొచ్చావు? తనిఖీ చేయటానికా ? అని పురమి యిద్దరినీ లేచి రమ్మన్నాడు.

కారులో తీసికెళ్లి ఆడవాళ్లు నడిపే రెస్టారెంట్ ముందు కారాపాడు. బ్రాహ్మణ శాకాహార భోజనశాల అనే పెద్ద అక్షరా లున్న బల్ల కంటబడిందిద్దరికీ. స్నానం కానిమ్మన్నారు. తల్లి తాను తెచ్చుకున్న పట్టుచీరకట్టి జరీ అంచున్న రవిక తొడి గింది స్నానాలగదినుంచి బయటికొచ్చింది.

నాగులమ్మ వేరేచోట కూచున్నది.

తల్లినితీసికెళ్ళి ఒకమూలగా ఒకకుర్చీ ఒకబల్లా దానిమీద పాలరాయి వున్నచోట కూచో బెట్టాడు. స్క్రీన్ అడ్డుపెట్టారు. విడిసిన చీర డ్రైక్లీనింగ్‌కి పంపాడు.

"ఏమని కొచ్చావు? నాకున్న యిబ్బందులు చాలక యింకా యిబ్బంది పెట్టాలనా? అప్పులన్నీ తీర్చేశాంగా, ఆ కట్టడంమీద చాలా పెట్టుబడి పెడుతూ పూర్తిచేయాలి. భాగాలు అమ్ముడు పోవాలి. బాంక్‌వారికి అప్పుతీర్చేయ్యాలి. నాచేతుల్లో డబ్బు ఆడాలి. అందాకా నేనేమీయింటి ఖర్చులకని పంపలేను. ఇవ్వలేను." అన్నాడు.

ఒక నడి వయస్కురాలు, ముత్తైదువ, నల్లపూసలదండ పుస్తెలతాడూ కనబడేట్టు లోనెక్ రవిక తొడిగి పట్టుచీర కాశి బోసికట్టి తడితల వేలుముడేసుకు వచ్చింది. ఆరిటాకు కొసాకు పాలరాతిమీద పరిచింది, తుడిచింది. మంచినీళ్ళగ్లాసు. మళ్లా వెళ్ళి పళ్ళెంలో గిన్నెలలో అన్నీవుంచితెచ్చింది. ముక్కు పుడక, చెవుల కమ్మలు తళతళలాడాయి. మోహన రూపాయంత ఎఱ్ఱని గుండ్రని బొట్టూ, చేతులకు మురుగులు, నడుస్తుంటే మట్టెలు చప్పుడౌతాయి, అందెలు మెరుస్తాయి. అన్నీ విడివిడిగా వడ్డించి సన్నబియ్యపన్నం వేడివేడిగా వడ్డించింది. చెయ్యి కడుక్కువచ్చి నెయ్యి వడ్డించింది. వెళ్ళిపోతుంటే తలలో ముద్ద మందారం తులసి దళం కనిపించాయి.

తల్లి భోజనం చేస్తూ వుత్తరం పేరెత్తలేదుగానీ

"నువ్వు గూడా తినవూ? అన్నది ఫార్మల్‌గా.

"తరవాత" అన్నాడు నిలబడే వున్నాడు.

"పెళ్లిసంబంధం వచ్చింది. మీనాన్న నిన్ను తీసుకు రమ్మని నన్ను తోలారు. పెళ్లిచూపులై పోవాలిట. నువ్వు ఒంటరిగా వుండగూడ దన్నారు."

పాండురంగ కనుబొమలు ముడిబడిస్తై, చేతులు వెనక్కి పెట్టాడు.

"సంపాయించింది సంపాయించినట్టు నీ వియ్యాలవారి కోసం ఖర్చు చేయేలా? పెళ్లి అనే మిషతో పరాయిసొమ్ము భక్షించాలని చూస్తున్న వారిని చూడాలా నేను. కోతి, పిల్లి చేతితో కాలుతున్న జీడిగింజలు తీయిస్తుందట. అలాదద్దమ్మా, రోగిష్టి కూతుర్ని నా కంటగట్టి మర్నాటినించే నన్ను క్రీత దాసునికింద జమకట్టి పన్లుపురమా యిస్తే అత్తవారు అని చేయాలా? ఆ వేడుకలు చూశారుగా మీరిద్దరూ పరాయి పిల్లను మనమ్మాయి అనుకుని .అన్నీ మనమే చేయాలి, మనపిల్ల నిచ్చినా వాళ్ళమ్మాయిగాదు మనమ్మాయి గనక మనమే చేసుకోవాలని మళ్ళా తీర్మానం చేస్తారు మీరిద్దరూ. నీ పుట్టింటివేపు ఆడ పిల్లలకి చేసుకో, నాన్న చూడు, సవతి తమ్ముళ్లకీ చెల్లెళ్లకి మేనగోడలికీ, మేనల్లుడికీ చేసి వినోదించాడు. నావల్ల గాదు. ఆ కట్టడం పూర్తి కావాలి. ఇంకా తెచ్చుకున్న కమీషన్లున్నాయి. పని పాడుచేసుకుని పెళ్లి సంబరంలో మునగాలా? అంత నిల్వలున్నాయా మనకు? మారు వడ్డనకు సర్వర్ వచ్చింది. పెరుగుగిన్నె అక్కడుంచి తలొంచుకు వెళ్లింది. విన్నట్టున్నది.

తల్లి భోజనం ముగిసింది. కాళ్లూ చేతులూ కడుక్కొని వచ్చింది. కార్లో నాగులమ్మ వెనకసీటులో కూచుని కనిపించింది. కంట్రాక్టరే డ్రైవ్ చేశాడు. సాయంత్రానికి డ్రైక్లీనింగ్ అంగడినించి తల్లిచీరా రవికా వచ్చాయి. ఇంకా సంభాషించటానికి కొడుకు అందనేలేదు. ఓ అరగంట కునుకుతీసింది

రాత్రి యేడున్నరకి రైలెక్కించి, ఫలహారాల పొట్లాలు ప్లాస్టిక్ సంచీలోవుంచి పక్కనుంచాడు కొడుకు. రైలు కదల బోతున్న దని దిగిపోయాడు. చెయ్యివూపుతుండగా రైలు కదిలింది. కను మరుగైనాడు. తల్లి నిట్టూర్చింది.

## 4

సుశీల పెద్దతమ్ముడు కప్యూటర్ సైన్సుపాసై వరంగల్లో జాబ్ సంపాయించాడు. పెద్ద చెల్లెలు టైప్, షార్ట్‌హాండ్ మెకానిజం పాసై, సెక్రెటరీగా వెళ్లింది. రెండోతమ్ముడు క్లర్కుగా దుబాయ్ వెళ్లాడు.

సుశీలకి డబ్బు యిబ్బంది తగ్గింది. వన్‌బెడ్‌రూమ్ అపార్ట్‌మెంట్ అద్దెకు తీసుకుని అందులోకి మారింది. శ్యామల సుశీలతో విడిపోలేదు. టెంపొరరీ జాబ్స్ అందితేచేస్తూ వస్తూనే వున్నది. సుశీలనంటిపెట్టుకునే వున్నది. ఇవాళ సినిమాకి వెళ్ళింది. సుశీల ఒక్కతేవున్నది. జాకెట్లూ మెండ్ చేస్తున్నాది బెల్ మోగితే తలుపు తీసింది. యెదురుగా కంట్రాక్టర్ రంగ. అడ్డం లేచింది. లోపలికొచ్చి తలుపుమూసి గడియపెట్టాడు. కూచున్నాడు.

సుశీల నుంచునే వున్నది.

“ సంపాయించుకోటానికొచ్చావా? పిల్లల్ని కంటానికి వచ్చావా ” అని కటువుగా అడిగాడు.

మొదటిదేసార్. అందుకే, అఫిషల్‌వర్క్ తక్కువగావుంటే మేస్త్రీతో ఒప్పందం చేసుకుని, సగం రేటుకే కూలీలతో కలిసి

పనిగూడా అందుకుంటున్నాను నా ఫ్రెండ్ గూడానూ. నా కింటివద్ద తమ్ముళ్లూ చెల్లెళ్లూ వున్నారు. రెండెకరాల పొలం మీద యెంతవస్తుందేడాదికీ ? చదువులు పూర్తికావాలి అందు కని మానాన్నకి జీతంలోసగం పంపేస్తాను. తల్లిలేదు. వాళ్లే వంటా అన్నిపన్లూ చేసుకుంటారు. అందుకనే పాకెట్‌మనీ అన్నా వస్తుందనీ కూలీపని. వాచ్‌మన్ వూరికెళ్తే నన్నడిగితే వాచ్ వుమన్. ' అంటూ నవ్వు అణిచి పెడ్తున్నాది.

విసుగ్గా చూశాడు. ''వాళ్లకి పెళ్లిళ్లుగూడా చేయాలా ? అనడగాడు.

" అక్కర్లేదుసార్ ! రెక్కలు వచ్చేవరకే. "

' యేంచేయదలచు కున్నావు ?

" యేంచేయమంటారు " అంటున్నది మొహం యెర్ర బడింది.

" మెడికల్ హెల్ప్ తీసుకోవాలి. నేను పే చేస్తాను. "

" నేను తీసుకోను. నా కిష్టంలేదు. " అన్నది ధైర్యంగా

" ఇష్ట లేకపోతే, ధైర్యశాలివైతే పోయాకను, నర్సింగ్ హోమ్ బిల్‌చెల్లిస్తా. మొత్తం జీతమిస్తా అంతే, నువ్వు సంఘం కోసం డిమాండ్ చేయబోయేది జరగదు. " అని లేచాడు.

" థాంక్స్ సర్ ! డిస్మిస్ అనలేదు. " అని మెల్లిగా అంటూ అటు తిరిగి నవ్వుకున్నది.

పాండురంగ కంట్రాక్టర్ పెళ్ళి పోయాడు.

ఆ విధంగా అయిదంతస్తుల హర్మ్యం పూర్తయింది. పై అంతస్తులోని టు బెడ్‌రూమ్ అపార్ట్ మెంట్ సుశీలపేర రిజిస్టర్ చేశాడు పాండురంగ. అది బోనస్. అతనికింకా చాలా పని ఉన్నది.

శ్యామలకి పత్రికా ఆఫీసులో రిసెప్షనిస్ట్‌గా జాబ్ అందింది. సుశీల కొడుకుని ముద్దుచేస్తుంది.

" చిన్న కంట్రాక్టర్ ! " అని ఆడిస్తుంది. తనవాళ్ళువస్తే శ్రీశాంతి సదనంలో వుంచుతుంది.

## 5

" ధైర్యమంటే నీదేనోయీ ? " అని నవ్వుతుందిశ్యామల

" నువ్వు సాహసించు. సాహసేలక్ష్మి. " అన్నారు. అంటుంది సుశీల.

" నావల్ల కాదబ్బా, మంచిగా ఉంటూనే మొదట కంట్రాక్టర్ని వాడి బిజినెస్‌నీ నేర్పుగా పట్టుకుని నడిపించావు. వాళ్లవాళ్లకు తెలిసి పోయిందిగా సుశీలా ? వచ్చి మనవడిని చూసిపోవటం, తీసికెళ్లటం జరగవా ? "అన్నది హాస్యానికి.

" నువ్వింకా జనరల్ నాలెడ్జ్ సంపాయించాల్సి వున్నది శ్యామలా ! డబ్బు సంపాయించటం, జాబ్ కొట్టడంతో సరిపో లేదు. నువ్వనేది యిప్పుడు జరగవు. సోషలిజం కావాలి. వాళ్లూ, కంట్రాక్టరూ యింపీరియలిస్ట్సు. నేను కాలనీలాంటి దాన్ని. అంతేగాక నైతికంగా, సాంఘికంగావాళ్లు పైనున్నా మనే అనుకుంటారు. నేను కూటికోసం డబ్బుకోసమే అయున్ని

అంటి పెట్టుకునున్నానని తలుస్తారు. కాని ఓడలు బండ్లూ, బండ్లు ఓడలు అవుతాయని అనుకోరు. కంట్రాక్టర్ గారి మాటలవల్ల చాలా తెలిసింది. ఇలానన్ను నా మానాన వుండనిస్తారా అనేది అనుమానాస్పదమే. వాళ్లింట్లో అప్పుడే మూడవతరం రివోల్ట్ చేస్తున్నారు. భక్తీ శ్రద్ధా సన్నగిల్లుతూ, కర్తవ్యం మరుస్తున్నారు. భాగాలుపంచమనే వరకూ ధైర్యం చూపుతున్నారు. రాబడి తరిగిపోఒడి పెరుగుతున్నదట. నమ్మవేమో నేనీఅపార్టు మెంట్‌కి ప్రీమియం కడుతున్నా. మంచిజాబ్ కంట్రాక్టరు గారే తెచ్చి యిచ్చారనుకో." అన్నది.

'మీవాళ్లో?" అని నవ్వింది శ్యామల.

"అంత యిగో లేదుగానీ, ఫండ్స్ పంపుతానని ఆశిస్తూ వుంటారు. అత్యాశకుపోక చిన్నజాబ్స్ అందినా జాయిన్నైనారు. సంబంధం కుదరగానే చౌకగా వెడ్డింగైందని పించుకున్నారు. సాంఘికంగా గౌరవంగానే వున్నారు."

శ్యామల శనివారాలున్నది. మంచి జాబ్ మరో పూళ్లో అందింది. బేకరీ మానేజర్‌గా వెళ్ళింది. సేవలాపీసరొకడు బేకరీలోకస్టమర్. చూసీపెళ్లాడాడు. ఇద్దరూ తమడబ్బుతో వన్ రూమ్ అపార్ట్‌మెంట్ కొనుక్కున్నారు. అందులోఉంటున్నారు.

శ్యామల సుశీలను చూడవచ్చింది. పూరంతా బాగా విస్తరించి సిటీలాగా అయింది. బిజినెస్సూ పెరిగి పోయింది. జనాభా పెరిగింది. అంతస్తుల భవనాలింకా లేస్తున్నాయి. వాహనాలూ రద్దీ పెరిగింది.

"హలో! సుశీ!" అంటూ లోపలి కొచ్చింది.

"వీరు నా జీవిత భాగస్వామి. సింపుల్‌గా గుళ్లో పెళ్లి జరిపించుకుని, దండలు మార్చుకున్నాము."

"రండి రండి ఇలా సోఫాలో కూచోండిద్దరూ. కంగ్రాట్స్ నూతన సంవత్సర శుభాకాంక్షలు!" సుశీల వారిని కూచోమని లోపలికిపోయి ట్రే తెచ్చింది. టీ, బిస్కట్లు, బోండా, గులాబ్ జామూన్ తెచ్చింది.

ఈమె సుశీల! నా ఫ్రెండ్. ముగ్గురు పిల్లలు. వీరు నా భర్త నేవీ. పరిచయం చేసింది శ్యామల.

"నమస్తే అని గ్రీట్‌చేసుకున్నారు.

సుధాకర్ కొత్తలేకుండా ఫ్రీగా ఫ్రెండ్లీగా మాట్లాడాడు. మిమ్మల్ని గురించి ఆపేక్షగా గౌరవంగా చెబుతూ వుంటుంది శ్యామల. కాని చిన్న సందేహం తీర్చాలి. నొచ్చుకోరుగదా అన్నాడు తింటూ

"అడగండి. నొచ్చుకోను." అన్నది కూచుంటూ

కంట్రాక్టరుగారి ప్రైవేట్‌లైఫ్ వినగానే వాళ్ల అమ్మా నాన్నా పెద్దరభస చేయలేదూ? మావాళ్లు నన్నూరికేనే మందలిస్తూ, దూషిస్తూ గూడా వుండేవారు. నన్నుగురించి వారికి ఆకాశరామన్న ఉత్తరాలందేవిట.అని టీకప్పు అందుకున్నాడు.

అదాప్రశ్న? చేశారుట కాని కంట్రాక్టరుగారు మంచి మాటకారి అన్నీ నామీదికి నెట్టేసి, అదే సెరిమొనీ వద్దన్నది. మరి మంచిదనుకున్నాను, అని నవ్వేస్తూ మీరేం చేయక్కర్లా. అన్నీ అదే చూసుకుంటుంది. అని చెప్పారుట. అన్నది టీ అందు కున్నది.

శ్యామల అడిగింది. ఇంపీరియలిజం సోషలిజం కాలనీ యెట్లావున్నాయి?

" నీ కింకా ఆ జిజ్ఞాస అలాగే వున్నదా ?
సోషలిజం సిద్ధించింది. కమ్యూనిజమే కూలింది. ఇంపీరియలిజమా! వాళ్లింట్లో సంపాదనపరులు తక్కువయారు. తిరుగుబాటు దార్లు యెక్కువ మెంటల్లీ రిటార్డెడ్ గూడానూ పాప్యులేషన్ పెరుగు తున్నది. వృద్ధాప్యం పులిలాగా దూకింది మీదికి. కంట్రాక్టరుగారు ఫండ్స్ ఆపేశారు. ఇపుడు చాలా మంది కంటాక్టర్లుగా స్థిరపడుతున్నారు. పోటీ వచ్చింది. ఈ కంట్రాక్టరుకీ పోటీకి నిలబడటం రావాలి. ఆనెస్టీవల్ల పెద్దగా లాభంలేదు.

" అందుకని కలిసి వుందాం మాకు పట్టింపు లేదు. గతం నాస్తి అను కోవాలినువ్వు అంటూ రాజకీయ వాదులలాగా తమపార్టీలో చేరమని కొడుకుద్వారా రాయబారం చేస్తున్నారు. వాళ్ళవాళ్ళకీ మా వాళ్ళకీగూడా ఫండ్స్ శాంక్షన్ చెస్తే గలాటా వుండదు. అన్నది.

ముగ్గురూ నవ్వుకో సాగారు.

(((o)))